This Question Paper contains 4 printed pages.

**New Pattern**
**01T (A)**

# TELUGU, Paper - I

**(First Language)**

**(Group A)**

Parts A and B

**Time : 2 Hours, 45 Minutes** **Maximum Marks : 40**

**సూచనలు :**

1) ఈ ప్రశ్న పత్రంలో **Part – A, Part – B** విభాగాలుంటాయి.

2) **Part – A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **Part – A** కు సమాధాన పత్రంలో, **Part – B** కు ప్రశ్న పత్రంలోనే సమాధానాలు రాయాలి.

3) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక (**Internal choice**) ఉంటుంది.

4) మొదటి **15** నిIIలు ప్రశ్న పత్రం చదవడానికి, మిగిలిన **2** గంII **30** నిIIలు సమాధానములు రాయడానికి కేటాయించాలి.

---

## Part - A

**Time : 2 Hours** **Marks : 30**

**I.** అవగాహన – ప్రతిస్పందన (**12** మార్కులు)

1. క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థము రాయండి. **1 × 4 = 4**

అ) అనలజ్యోతుల నీ పతివ్రతలఁ బాపాచారులై డాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱఁగి యస్తధ్వస్తులై పోరె? వి
త్తనమే నిల్చునె? మున్నెఱుంగమె పులస్త్యబ్రహ్మ సంతాన? మో
జననీ! హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే?

ఆ) ఆకంఠంబుగ నిపుడు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా

లేకున్నం గడు నంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!

నీ కంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్

శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్!

2. క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావాన్ని రాయండి. $1 \times 4 = 4$

అ) తన చూపంబుధి మీఁదఁ జాచి ....................

..............................................

..............................................

............................ గుప్పించి లంఘించుచోన్

లేదా

పట్టుగ నీశ్వరుండు తనపాలిట ......................

..............................................

..............................................

.............. దరిగొండ నృసింహ! దయాపయోనిధీ!

ఆ) క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $4 \times 1 = 4$

చిత్రగ్రీవానికి మూడు వారాల వయసప్పుడు దాని గూటిలోకి ఒక చీమ పాకింది గూటి అంచున కూర్చొని ఉన్న చిత్రగ్రీవం ఎవరి ఉపదేశమూ లేకుండానే ఆ చీమను టక్కున తన ముక్కుతో పొడిచింది. అప్పటిదాకా ఏకఖండంగా సాగిన ఆ చీమ ఒక్క దెబ్బతో రెండు ముక్కలై పోయింది. తన ముక్కుతో

ఆ చీమ తునకలను కదిపి చూసి తాను చేసిన ఘనకార్యం ఏమిటో అర్థం చేసుకునే ప్రయత్నం చేసింది చిత్రగ్రీవం. అది ఏదో తినే వస్తువు అనుకొని తమ పావురాల జాతికి మిత్రుడైన ఆ అమాయికపు నల్ల చీమను చిత్రగ్రీవం పొడిచి చంపిందనడంలో సందేహం లేదు. తాను చేసిన పని చూసి చిత్రగ్రీవం పశ్చాత్తాప పడిందనీ మనం అనుకోవచ్చు. ఏదేమైనా చిత్రగ్రీవం మళ్ళా ఎప్పుడూ తన జీవితంలో మరోసారి చీమను చంపలేదు.

ప్రశ్నలు:

3. చిత్రగ్రీవం ఎవరిని పొడిచి చంపింది?

4. చిత్రగ్రీవం – ఎవరి పేరు?

5. చీమ తునకలను చిత్రగ్రీవం దేనితో కదిపి చూసింది?

6. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

II. స్వీయరచన : (18 మార్కులు)

అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. $4 \times 2 = 8$

7. 'జానపదుని జాబు' – పాఠ్యభాగ రచయిత గురించి రాయండి.

8. 'పీఠిక' ప్రక్రియను వివరించండి.

9. 'ధర్మవర్తనులను నిందించుటవలన ప్రయోజనం లేదు' అనే విషయాన్ని సోదాహరణంగా వివరించండి.

10. 'రాజధాని నగరానికి, మామూలు నగరాలకు తేడాలుంటాయి' – సమర్థిస్తూ వివరించండి.

ఆ) ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి. $2 \times 5 = 10$

11. తుమ్మెదల బృందానికి పండుగ చేసిన వెన్నెల ఎలా విజృంభించిందో రాయండి.

లేదా

మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు గదా! దీనిని నీవెలా సమర్థిస్తావు?

12. 'అర్థ నాశం, మనస్తాపం, గృహమందలి, దుశ్చరితం, వంచనం, పరాభవం' – ఈ పదాల గురించి మీరేరకంగా అర్థం చేసుకున్నారో సోదాహరణంగా వివరించండి.

లేదా

'ఒక వ్యక్తి ఆలోచన ఆచరణగా మారితే ఏర్పడిన మహాసంస్థ ఎన్నో కొండ గట్టిన దీపాలకు ఆశ్రయమిచ్చింది.' గోరంతదీపాలు పాఠం ఆధారంగా వివరించండి.

This Question Paper contains 4 printed pages.

**New Pattern**
**01T (B)**

# TELUGU, Paper - I

**(First Language)**

**(Group A)**

Parts A and B

**Time : 2 Hours, 45 Minutes** **Maximum Marks : 40**

**సూచనలు :**

1. ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను సూచించు అక్షరాన్ని బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part - B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రంలోనే రాసి **Part - A** సమాధాన పత్రానికి జత చేసి యివ్వవలెను.

## Part - B

**Time : 30 Minutes** **Marks : 10**

**III.** భాషాంశాలు (పదజాలం, వ్యాకరణం)

క్రింది వానికి సరియైన జవాబును గుర్తించి బ్రాకెట్లలో ఆ జవాబును సూచించే అక్షరాన్ని రాయండి.

**20 × ½ = 10**

1. దేవతలు దివి నుండి భువికి దిగి వచ్చారు.
(గీతగీసిన పదానికి సరియైన అర్థాన్ని గుర్తించండి) [ ]
(A) సముద్రం (B) పాతాళం
(C) ఆకాశం (D) చీకటి

2. జ్వలనం అన్ని దిక్కులా వ్యాపించింది.
(గీతగీసిన పదానికి సరియైన అర్థాన్ని గుర్తించండి) [ ]
(A) మంట (B) సువాసన
(C) దుఃఖం (D) సంతోషం

3. సమాజంలోని రుగ్మతలు తొలగినపుడే దేశం బాగుపడుతుంది.
(గీతగీసిన పదానికి పర్యాయ పదాలను గుర్తించండి) [ ]
(A) నీతి, ధర్మం (B) కల్మషం, విరోధం
(C) జబ్బు, రోగం (D) ఆదాయం, లాభం

4. <u>భాగీరథీ</u> తీరంలో ఋషులు తపస్సుచేస్తున్నారు. పరమ పావనిగా <u>జాహ్నవి</u> పేరుగాంచింది.
(గీత గీసిన పదాలకు పర్యాయ పదాన్ని గుర్తించండి) [ ]

(A) గంగానది (B) యమునానది

(C) సింధూనది (D) గోదావరి

5. <u>నెమలి</u> ఎగిరి వచ్చి <u>పామును</u> పట్టి చంపింది.
(గీత గీసిన పదాలకు నానార్థ పదాన్ని గుర్తించండి) [ ]

(A) వనం (B) ఫలం

(C) కులం (D) కుండలి

6. నా <u>స్నేహితుడు</u> ఉదయం వెళ్లి, <u>సూర్యుడు</u> అస్తమించేటప్పుడు. ఇంటికి వచ్చాడు.
(గీతగీసిన పదాలకు నానార్థ పదాన్ని గుర్తించండి) [ ]

(A) చంద్రుడు (B) మిత్రుడు

(C) పగతుడు (D) ఫలం

7. <u>దనువు అనే స్త్రీయందు పుట్టిన వాళ్ళు</u>. వీరు దేవతలకు శత్రువులు.
(గీతగీసిన పదానికి వ్యుత్పత్త్యర్థ పదాన్ని గుర్తించండి) [ ]

(A) దానవులు (B) ధర్మాత్ములు

(C) దుర్జనులు (D) దుష్టులు

8. దేవతలు, రాక్షసులు, పాల కడలి నుండి <u>అమృతమును</u> సాధించారు.
(గీతగీసిన పదానికి వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి) [ ]

(A) జీవితాన్నిచ్చేది (B) మరణాన్నిచ్చేది

(C) బలాన్నిచ్చేది (D) మరణం పొందింపనిది

9. <u>కులం</u> కంటె గుణం ప్రధానం.
(గీతగీసిన పదానికి వికృతి పదాన్ని గుర్తించండి) [ ]

(A) కాలము (B) కొలం

(C) కలము (D) కస్నం

10. వెన్నెల అన్ని <u>దెసలకు</u> వ్యాపించింది.
(గీతగీసిన పదానికి ప్రకృతి పదాన్ని గుర్తించండి) [ ]

(A) దిశ (B) దేశం

(C) దివాణం (D) దిక్కు

11. గురుశిష్యులు <u>మండుటెండలో</u> భిక్షకోసం తిరిగారు.
(గీతగీసిన పదానికి విడదీసిన రూపాన్ని గుర్తించండి) [ ]

(A) మండుట + ఎండ (B) మండు + టెండ

(C) మండు + ఎండ (D) మండుట + అండ

12. వారు <u>మదోన్మాదము</u>తో ప్రవర్తించారు.
(గీతగీసిన పదంలో గల సంధి ఏది?) [ ]

(A) గుణ సంధి (B) యణాదేశ సంధి

(C) సవర్ణదీర్ఘ సంధి (D) వృద్ధి సంధి

13. పార్వతి <u>కాశీనగరము</u>ను శపించబోయిన వ్యాసుని మందలించింది.
(గీతగీసిన పదంలోని సమాసమేది?) [ ]

(A) ఉపమాన ఉత్తరపద కర్మధారయం (B) సంభావనా పూర్వపద కర్మధారయం

(C) అవధారణా పూర్వపద కర్మధారయం (D) విశేషణ పూర్వపద కర్మధారయం

14. దీపావళి పండుగరోజు <u>ఆబాలగోపాలం</u> ఆనందిస్తారు.
(గీతగీసిన పదం ఏ సమాసం?) [ ]

(A) బహుప్రీహి (B) అవ్యయీభావం

(C) తత్పురుషం (D) కర్మధారయం

15. మునివర! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా.
(ఇది ఏ పద్య పాదమో గుర్తించండి.) [ ]

(A) మత్తేభం (B) ఉత్పలమాల

(C) శార్దూలం (D) చంపకమాల

D

16. గగ, భ, జ, స, నల గణములు మాత్రమే వచ్చే పద్యమేది? [ ]

(A) సీసము (B) కందము

(C) ద్విపద (D) తరువోజ

17. 'U U U' గుర్తులు గల గణమేది? [ ]

(A) యగణం (B) రగణం

(C) మగణం (D) తగణం

18. చిత్తశుద్ధితో జేసెడి సేవ సేవ
(ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.) [ ]

(A) లాటానుప్రాసం (B) యమకం

(C) ఛేకానుప్రాసం (D) వృత్యానుప్రాసం

19. ధర్మసామ్యము చేత ఉపమేయమును ఉపమానంగా ఊహించుట.
(ఈ లక్షణం గల అలంకారాన్ని గుర్తించండి) [ ]

(A) ఉపమ (B) ఉత్ప్రేక్ష

(C) రూపకం (D) శ్లేష

20. మేఘుడంబుధికి పోయి జలంబులు తెచ్చి ఇస్తాడు. లోకోపకర్తలకిది సహజగుణము.
(ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.) [ ]

(A) అర్థాంతరన్యాసం (B) రూపకం

(C) స్వభావోక్తి (D) అంత్యానుప్రాసం